## మల్లన్నసాగర్ భూనిర్వాసిత ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**గజ్వేల్, జూన్ 6 (ప్రభాతవార్త):** మల్లన్నసాగర్ భూనిర్వాసిత గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రారంభ దశలో భూసేకరణ నుంచి మొదలుకొని గ్రామాలు విడిచి వచ్చే వరకు ముంపు గ్రామాల ప్రజలు న్యాయం కోసం పోరాడుతూనే ఉన్నారని, అప్పుడు ఉన్న ప్రభుత్వం వారి సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోయిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించి పూర్తి స్థాయిలో ప్యాకేజీ అందించాలన్నారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలకు ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి అండగా ఉన్నారని, అదే దృష్టిలో ఉంచుకొని ఆర్అండ్ఆర్ కాలనీ సమస్యలు త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే ముంపు గ్రామాలను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయవద్దని, గ్రామ పంచాయతీలుగానే కొనసాగించాలన్నారు. లేనిపక్షంలో నిర్వాసితుల పక్షాన పోరాటాలు చేసి సాధించుకుంటామన్నారు. ఇప్పటికైనా భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## నేడు గాంధీభవన్‌లో టిపిసిసి అధికార ప్రతినిధుల సమావేశం

### పల్లె రామ్‌చందర్‌గౌడ్

**రామాయంపేట, జూన్ 6, ప్రభాతవార్త :** శుక్రవారం ఉదయము 11 గంటలకు టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధుల సమావేశం హైదరాబాదులోని గాంధీభవన్లో జరుగుతోందని పల్లె రామ్‌చందర్‌గౌడ్ తెలిపారు. రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ఉందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజ వర్గంలో బాధ్యతుల అప్పజెప్పడం జరిగిందని, దానిని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి పార్లమెంటులో ఒక టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధులకు బాధ్యత ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో వాళ్లు చేసిన పనుల వివరాలను తెలపడం జరుగుతుందనీ, ఏడు శాసనసభ నియోజక వర్గంలో తిరిగి పత్రికా సమావేశాలు ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి విజయానికి కృషి చేయడం జరిగిందన్నారు. జహీరాబాద్ ఎంపీగా సురేష్‌షెట్కార్ సుమారుగా 47వేల మెజార్టీతో గెలవడం జరిగిందన్నారు. నాతోపాటు మిత్రులను తీసుకోవడం జరిగినది రైతు నాయకుడు పాకాల శ్రీహరిరావు, మామిడి సిద్ధరాములు, జహీరుద్దీన్, బైరం రామ్‌కుమార్ కలిసి విజయానికి కృషి చేయడం జరిగిందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపునకు మాకృషి ఎంతో తోడ్పడిందన్నారు.



సిఎంను కలిసిన ఎంపి సురేశ్‌కుమార్‌శెట్కార్ కుటుంబ సభ్యులు

### సిఎంను కలిసిన ఎంపి శెట్కార్ కుటుంబ సభ్యులు

**నాగల్‌గిద్ద, జూన్ 6, ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులుగా భారతీయ జనతా పార్టీపై విజయం సాధించిన సురేశ్‌కుమార్ శెట్కార్ గురువారం కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని సిఎం నివాసంలో ఎంపి సురేశ్‌కుమర్ శెట్కార్ సిఎంను కలుసుకుని పూలబొకేలు అందించగా సిఎం రేవంత్‌రెడ్డి సురేశ్‌కుమార్ శెట్కార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సురేశ్ కుమార్ శెట్కార్ సోదరులు నగేశ్‌కుమార్ శెట్కార్, జితేందర్‌నాథ్ శెట్కార్, సంగీత శెట్కార్, స్నేహ శెట్కార్, రాకేశ్ శెట్కార్, గిరిజ శెట్కార్, సాగర్ శెట్కార్, కర్నె శ్రీనివాస్, శివాని శెట్కార్, తన్వి శెట్కార్, శివరావ్ శెట్కార్ ఉన్నారు.

### శనైశ్వర జయంతి పూజలో పాల్గొన్న మంత్రి



శనైశ్వర జయంతి ఉత్సవంలో పాల్గొన్న దామోదర్ రాజనర్సింహా

**ఝరాసంగం, జూన్ 6, ప్రభాతవార్త:** మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో గురువారం నిర్వహించిన శనైశ్వర మహా జయంతి పూజా కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనైశ్వరుడికి మంత్రి స్వయంగా తైలా భిషేకం, వజ్ర కవచముల మంత్ర యజ్ఞం, పూర్ణాహుతిలో మంత్రి పాల్గొన్నారు. ఆశ్రమానికి చేరుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహాను ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్(అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వర స్వామిల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. ఆశ్రమానికి చేరుకున్న భక్తులకు దత్తగిరి మహారాజ్ చారిటబుల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ (అన్నదాన) ఏర్పాటు చేశారు. ఉదయం శనైశ్వరుడి విగ్రహానికి నిత్యపూజలతోపాటు సహస్ర తిలతైలా గట్టాభిషేకం, శనైశ్వర హోమం, పూర్ణాహుతి పూజలు భక్తి శ్రద్దలత వేద మంత్రాలు వల్లిస్తూ నిర్వహించారు.

**తరలివచ్చిన ప్రముఖులు...**

బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో గురువారం నిర్వహించిన శనైశ్వర మహాజయంతి పూజా కార్యక్రమాలకు మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతా రెడ్డి, ఆయా పార్టీలనాయకులు గాలి అనిల్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, పైడి ఎల్లారెడ్డి, హనుమంతరావు పాటిల్, అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి జి పద్మజరాణి, డిఆర్‌డిఓ జ్యోతి, నీమ్జ్ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, ఎంపిడిఓ సుధాకర్, ఏపిఓ రాజ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

**గజ్వేల్, జూన్ 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ కోర్టు ఆవరణలో ఈనెల 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని అదనపు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, మండల సేవాధికార సంస్థ చైర్మన్ బి.ప్రియాంక పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పిలుపు మేరకు జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర మరియు సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదిక అని తెలిపారు. కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పోలీస్ విభాగము, సంబంధిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, యామిని తదితరులు ఉన్నారు.

### ఓటమి చవిచూసినా ప్రజా క్షేత్రంలోనే ఉంటా

**మాజీ ఎంపి బిబి పాటిల్**

**జహీరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చవి చూసిన ప్రజా క్షేత్రంలోనే ఉంటానని భారతీయ జనతా పార్టీ ఎంపి అభ్యర్థి, మాజీ ఎంపి బిబి పాటిల్ అన్నారు. గురువారం పట్టణంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిబి పాటిల్ మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎంపిగా ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభ్యున్నతికి తన వంతు కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, పోటీలో ఎందరు ఉన్నా గెలిచేది ఒక్కరే అని గుర్తు చేశారు. తనకు మద్దతు పలికిన 4లక్షల 82 మంది ఓటర్లకు బిబి పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇటీవల ముగిసిన శాసన సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు కేవలం 1,70,000 ఓట్లు వచ్చాయని, పార్లమెంట్ ఎన్నికల్లో తనకు 4లక్షల 82ఓట్లు వచ్చాయన్నారు. కేంద్రంలో మూడవసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణం చేస్తున్న సందర్భంగా నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతానన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మద్దతు దారులు, అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, నిజాంబాద్ మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి యం జైపాల్‌రెడ్డి, మొగుడంపల్లి జడ్పిటిసి సభ్యులు విజయ మోహన్‌రెడ్డి, నాయకులు ఉమాకాంత్ పాటిల్, ఢిల్లీ వసంత్, నౌబాద్ జగన్, దేశెట్టి పాటిల్, శ్రీనివాస్ గౌడ్, పాండురంగారెడ్డి, సుభాష్‌రెడ్డి, ఎల్ భూమయ్య, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపి బిబి పాటిల్

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన విద్యా బోధన జరగాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 6 ప్రభాతవార్త:**

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం హవేళిఘనపూర్ మండలం కూచన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ రాహుల్‌రాజ్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పాఠశాలలో జరుగుతున్న మరమతు పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన విద్యా బోధన జరగాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వబడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతోపాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల పునఃప్రారంభానికి ముందు పూర్ధి స్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివోలను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తిచేయటానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హవేళిఘనపూర్ తహసీల్దార్ నారాయణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

### పాఠశాలలు తెరిచేలోగా ఏకరూప దుస్తులను అందించాలి...

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 6 ప్రభాతవార్త:** హవేళిఘనపూర్ మండలంలోని ఫరీద్‌పూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించాలని అధికారులను ఆదేశించారు. ఏకరూప దుస్తుల కుట్టు పనిని మహిళా సంఘాలకు అప్పగించే ఉద్దేశం మహిళా సాధికారత అన్నారు. మహిళా సాధికారత తోనే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. ఏకరూప దుస్తుల కుట్టుపనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ నారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి

### లాభాల బాటలో డిసిసిబి : దేవేందర్‌రెడ్డి

**కొండపాక, జూన్ 6, ప్రభాతవార్త :** డిసిసిబీ ప్రస్తుతం రూ॥ 2200 కోట్లతో లాభాల బాటలో ఉందని చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు వివరించినట్లు చెప్పారు. గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై మాట్లాడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు అందించాలని, అన్ని రకాలుగా బ్యాంకు నుండి సహాయ సహకారాలు అందించాలని సూచించగా, తను డిసిసిబి బాధ్యతలు తీసుకునే సమయానికి రూ॥ 400 కోట్లతో నడుస్తున్న బ్యాంకును రూ॥ 2200 కోట్లకు తీసుకెళ్లినట్లు వివరించనన్నారు. ఆయన వెంట డిసిసిబి డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, పోలీస్ కృష్ణ తదితరులు ఉన్నారు.

### ధర్నాకు సిద్దమైన రైతులు.. మంత్రి ఆదేశంతో శాంతి



జొన్నల కొనుగోలు చేయాలని ఆందోళన చేస్తున్న రైతులు

**అల్లాదుర్గం, జూన్ 6, ప్రభాతవార్త:** జొన్నలు కొనుగోలు చేయాలని గురువారం ఉదయం రైతులు అల్లాదుర్గం 161 జాతీయ రహదారిపై ధర్నాకు పూనుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా ఆదేశాలతో అధికారులు జొన్నలను కొనుగోలు చేసేందుకు సై అనడంతో రైతులు ఆందోళనకు దూరంగా ఉన్నారు. వారంరోజులుగా రైతుల నుంచి అధికారులు జొన్నలను కొనుగోలు చేయకపోవడంతో రైతులు బుధవారమే గురువారం ధర్నా నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించిన విషయం పాఠకులకు విధితమే. అధికారులు జొన్నల కొనుగోలుకు ముందుకు రాకపోవడంగో గురువారం రైతులు జాతీయ రహదారిపై ఆందోళనకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా రైతుల నుంచి జొన్నలను కొనాలని జిల్లా అధికారులకు ఆదేశించడంతో స్థానిక అధికారులు రైతుల నుంచి జొన్నలు కొనేందుకు మధ్యాహ్నం సిద్ధమయ్యారు. జొన్నల కొనుగోలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

### పదవులు లేకున్నా చెలామణిలో కొంతమంది నేతలు

**ఎమ్మెల్యే రోహిత్‌రావు దృష్టికి తీసుకెళ్లిన రామచందర్‌గౌడ్**

**రామాయంపేట, జూన్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీ పదవులను ఇంకా ఎవరికి ఇవ్వలేదని, అయితే కొంతమంది నాయకులు తమకు పదవులు ఉన్నాయని చెప్పుకుంటున్నారనీ, వీరిపై మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లినట్లు టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామ్‌చందర్‌గౌడ్ తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొంతమంది నాయకులు మాకు పదవులు ఉన్నాయని చెప్పుకుంటున్నారని, వారికి ఒకవేళ పదవులు ఉంటే, వారికి ఎవరిచ్చింద్రు,ఎప్పుడు ఇచ్చింద్రు....ఈడేట్‌లో ఇచ్చింద్రు.. వారు తీసుకున్న ఆర్డర్ కాపీని చూపించాలని తెలిపారు. పదవులు ఉన్నవారికి గౌరవం ఇవ్వాలనేది పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ విషయం పెద్దల దృష్టికి తీసుకురావడం జరిగిందనీ, న్యాయంగా ఎవరికి ఉన్న దాన్ని గౌరవించాలని కోరారు. నాకు ఇచ్చిన ఆర్డర్ కాపీని తాను పత్రికా విలేకులకు చూపించడం జరిగిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుడు అయ్యాక పార్టీలో ఎవరికి పదవులను ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు.

# గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**-బయోమెట్రిక్ సిస్టంతో పారదర్శకంగా పరీక్ష.. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే మోసగాళ్లను నమ్మవద్దు.. జిల్లా ఎస్పీ బాలస్వామి**

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 6 ప్రభాతవార్త:**

గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, బయోమెట్రిక్ సిస్టంతో పరీక్ష పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఉద్యోగం ఇప్పిస్తామి నమ్మించే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. గురువారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్పీ బాలస్వామి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ బోర్డు నియమావళి మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష బయోమెట్రిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందన్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల గుర్తింపు కోసం బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందని, ఇందుకు వీలుగా అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోని అనుమతించడం జరుగుతుందని, పరీక్ష హాలులోకి ఎటువంటి ఎలక్ట్రానిక్, ఇతర వస్తువులకు అనుమతి ఉండదన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గోరింటాకు, మెహంది వంటివి పెట్టుకోరాదని సూచించారు. ఎంపిక విధానం పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని సూచించారు. పరీక్షా కేంద్రం చుట్టూ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, మెయిన్ గేట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ రాత పరీక్ష పూర్తిగా రీజనల్ కోఆర్డినేటర్ మెదక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ డా. హుస్సేన్, నోడల్ ఆఫీసర్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్ డీసీఆర్‌బీ సీఐ మధుసూదన్, బయోమెట్రిక్ సాంకేతిక నిపుణులు అనిల్, మహేందర్‌ల ఆధ్వర్యం నిర్వహించడం జరుగుతుంది. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా వారి దృష్టికి తీసుకొచ్చి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డీసీఆర్‌బీ సీఐ రవీందర్, ఎస్‌బీ సీఐ సందీప్‌రెడ్డి, చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, బయోమెట్రిక్ ఇన్విజిరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు బయోమెట్రిక్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ప్లాట్ కబ్జాకు ప్రయత్నించిన నిందితుల అరెస్ట్

**పటాన్‌చెరు, జూన్ 6, ప్రభాతవార్త:** ప్లాట్‌ను కబ్జాచేసి ఆక్రమించుకోవాలని ప్లాట్ యజమాని, కుటుంబ సభ్యులపై దాడి చేసి హత్య చేయాలని ప్రయత్నించిన ముఠా సభ్యులను పటాన్‌చెరు పోలీసులు అరెస్టు చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో ఎరుకలి పోచమ్మకు చెందిన 200 గజాల ప్లాట్‌ను నర్సాపూర్‌కు చెందిన తిమ్మారెడ్డి విభూషన్‌రెడ్డి, రాళ్లకత్వ గ్రామానికి చెందిన రొయ్యపల్లి గోపాల్ ఇద్దరూ కలిసి ఆ ప్లాట్‌ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో నాగధర లక్ష్మన్ వద్ద నుండి కొనుగోలు చేసి జాయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రస్తుతం ప్లాట్ పొజిషన్‌లో ఉన్న పోచమ్మను, ఆమె కొడుకును హత్య చేసి ప్లాట్‌ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో హైదరబాద్‌కు చెందిన రౌడిషిటర్ కరణ్‌సింగ్ అనే వ్యక్తితో కిరాయి మాట్లాడి గత నెల 31న కరణసింగ్, ప్రతాప్‌సింగ్, ఇంకా కొంత మంది కిరాయి రౌడిలతో కలిసి తిమ్మరెడ్డిగారి విభూషన్‌రెడ్డి, రొయ్యపల్లి గోపాల్‌లు అట్టిప్లాటు వద్దకు వచ్చి దాడిచేసి హత్యకు ప్రయత్నించారు. వారి నుంచి తప్పించుకొని పోచమ్మ, ఆమె కుటింబికులు అక్కడి నుండి పారిపోగా ప్లాట్‌లోని బోరు మోటార్‌లోకి రాళ్లు, సెంట్రింగ్ పైప్‌లు వేసి బోర్‌వెల్‌ను రౌడిషిటర్లు డ్యామెజ్ చేశారన్నారు. ఎరుకలి పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పటాన్‌చెరు పోలీసులు నిందితులను అరెస్టె చేసి రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. విరిపై నర్సాపూర్, అల్వాల్ పోలిస్ స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు ఏఎస్పీ సంజీవరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు

## నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీటీచర్స్, అశా కార్యకర్తలు ఇతరులు కలిపి 1200 మందికి రెండు దశలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల 17 వేల నల్లా కనెక్షన్లు ఉన్నాయని ఈ సర్వే జిల్లాలో మిషన్ భగీరథ కనెక్షన్ ఎన్ని? ఇతర నల్లా కనెక్షన్లు ఎన్ని? నీరు వస్తున్న, రానీ కనెక్షన్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రతి ఆపరేటర్ ఇంటింటికి తిరిగి నల్లా కనెక్షన్ చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలను ఈ మొబైల్ అప్లికేషన్లో ఎంట్రీ చేయాలన్నారు. సర్వేలో నల్లా కనెక్షన్ ఫోటో 2 కుటుంబ యజమాని ఫోటో తీసుకోవాలన్నారు.

ప్రతి ఆపరేటర్ రోజు 25 అప్లికే షన్లు 10 రోజుల పాటు చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలలో ఇంటింటికి ఎక్కువ కనెక్షన్లు ఉన్న ట్లయితే కుటుంబంలో సభ్యుల వివరాలతో కూడిన విధంగా ఇంటి యజమానుల వివరాలను ఎంట్రీ చేయాలన్నారు. మున్సిపాలిటీలో మున్సిపల్ కమి షనర్లు, మేజర్ పంచాయతీలలో ఎంపిడిఓ, ఎంపివో మానిటర్ చేయాలన్నారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. కార్య క్రమంలో జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ దేవకీదేవి, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాస్‌చారి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

### ధర్మశాల వీరభద్ర ఆలయంలో చోరీకి విఫలయత్నం

**నర్సాపూర్, జూన్ 6, ప్రభాతవార్త :** పట్టణంలోని ధర్మశాల వీరభద్ర స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తి చోరీకి విఫలయత్నం చేశాడు. గురువారం మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో వీరభద్ర ఆలయంలోకి చొరబడి జలతార, శివపార్వతుల పంచలోహ విగ్రహం తీసుకొని గోడదూకి బయటకు వెళ్తున్న క్రమంలో పక్కనే నూతనంగా నిర్మితమవుతున్న శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉన్న వాచ్‌మెన్ లక్ష్మయ్య చూసి ఎవరు నీవు, ఎక్కడకి పారిపోతున్నావ్‌వని అరిచాడు. దీంతో ఆ దొంగ దోచుకున్న వస్తువులను అక్కడే పడేసి పారిపోయాడని తెలిపారు. నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనున్న ధర్మశాల వీరభద్ర స్వామి ఆలయంలో దొంగలు మూడుసార్లు చోరీకి ప్పాడటం గమనార్హం, పూజారి మనోజ్ శివకుమార్ పోలీస్ స్టేషలో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు ఆలయానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### సిద్దిపేటలో భారీగా గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

**సిద్దిపేట రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సుభాష్‌రోడ్డు హరిహర హోల్‌సెల్ కిరాణా దుకాణంలో గుండ శ్రీనివాస్ ప్రభుత్వం నిషేధించిన రూ.2,73,700 గుట్కాలు అంబర్, బ్లుబుల్, టొబాకో ప్యాకెట్లను గురువారం సిద్దిపేట టాస్క్‌ఫోర్సు, వన్ టౌన్ పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. అలాగే కరీంనగర్ రోడ్డు సంజీవయ్య నగర్ సిఎస్అర్ ఎంటర్‌ప్రైజెస్‌లో దుకాణంలో చీకోటి శ్రీనివాస్ తన దుకాణంలో టోబాకో ప్యాకెట్లు అమ్ముతున్నారని పోలీసులు దాడి చేసి రూ.1,41,750 విలువ చేసే ప్రభుత్వ నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గుట్కాను స్వాధీనం చేసుకున్న పోలీసులు

## బిజెపితోనే దేశానికి భద్రత : రాజా సదానంద్

**కుత్బుల్లాపూర్, జూన్ 6 ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి లోక్‌సభ పరిధిలోని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసే ఈటెల రాజేందర్ గెలుపు రానున్నకాలంలో మరిన్ని విజయాలకు దోహదపడుతుందని చింతల్‌డివిజన్ నాయకులు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ప్రతినిధి కొట్టె రాజా సదానంద్ అన్నారు. చింతల్ డివిజన్ నుండి భారీ కార్యకర్తల సమూహంతో మల్కాజ్‌గిరి లోక్‌సభకు ఎన్నికైన ఈటెల రాజేందర్‌ను గురువారం తరలివెళ్లి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాయకులు గిరివర్ధన్‌రెడ్డి, చింతల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పత్తి సతీష్, రాంబాబులతోపాటు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవ పరిధిలో దీర్ఘకాలంగా వాయిదాకు గురవుతున్న సమస్యల పరిష్కారానికి లోక్‌సభ సభ్యులుగా ఎంపికైన ఈటెల రాజేందర్ నాయకత్వంలో కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికల నాటికి భారతీయ జనతాపార్టీ గ్రేటర్‌లో పాగావేయడం ఖాయమని అన్నారు.

## సేవా భావంతో అన్నదానం : ప్యారసాని శ్యామ్

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:** లాల్‌బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహంకాళి దేవాలయంలో గత 2 సంవత్సరాల నుంచి ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో అన్నదానం చేస్తున్నామని, ఆ పుణ్య కార్యక్రమాన్ని నిర్వహించకూడదని దేవదాయ శాఖ అభ్యంతరం తెలుపడం సరైంది కాదని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీలు తెలిపారు. గురువారం లాల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అమ్మవారి సేవాకార్యక్రమంలో భాగంగా అన్నదానం, తీర్థప్రసాదం వంటి ప్రత్యేక పూజలు తరతరాల నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఓర్వలేక కొందరు తమ కార్యక్రమాలను అడ్డుకునేందుకు దేవదాయ శాఖకు ఫిర్యాదు చేస్తున్నందు వల్ల ఆలయ సమీపంలోని తమ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆలయం వద్ద గతంలో ఎన్నడు లేని ఈ నిబంధనలు ఇప్పుడు ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుక్మయ్య, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

### బోయిన్‌పల్లిలో అన్నదాన కార్యక్రమం



బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:**

అమావాస్యను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డులోని బాపూజీ నగర్‌లోని శ్రీ దేవీ నల్లపోచమ్మ దేవాలయం, జయనగర్ చౌరస్తాలోని నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్టలోని కట్ట మైసమ్మ ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య రోజున అమ్మవారి దేవాలయాల వద్ద అన్నదానం, పలు కార్యక్రమాలు నిర్వహిస్తే పుణ్యం కలుగుతుందని, భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, అజిత్ కళ్యాణ్, రామారావు, శ్రీకాంత్, నర్సింహ్మా, జహింగీర్, నరేందర్ పాల్గొన్నారు.

## మీ ప్రోత్సాహంతోనే ఎమ్మెల్యే అయ్యా : శ్రీగణేష్



మాజీ మంత్రి గీతారెడ్డికి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:** రాజకీయాలలో తనను అన్నివిధాలా ప్రోత్సహించినందుకే కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యానని, మీ ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ మాజీ మంత్రి గీతా రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఘన విజయం సాధించినందుకు గురువారం మారేడ్‌పల్లిలోని మాజీ మంత్రి గీతా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, గౌతమ్, వెంకటేష్, సంతోష్, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 6, ప్రభాతవార్త**

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్‌లో రోడ్డు నెంబర్ 1, 4లో సీసీ రోడ్ల కొరకు గతంలో పదిహేను లక్షల రూపాయలు నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు పూర్తయిన అలాగే నిర్మాణ దశలో ఉన్న రెండు గల్లీలలోని సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీసీ రోడ్డు నిర్మించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేసి కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, అంజయ్య యాదవ్, బాలరాజు, కె.రమేష్, పోశెట్టిగౌడ్, రాజేందర్, పదయ్య, పోచయ్య, ఎల్.రాజు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## వద్దేపల్లి రాజేశ్వరరావుకు అభినందనల వెల్లువ..



వద్దేపల్లిని కలిసిన సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 6, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి డివిజన్ సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావుని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో ఈటెల రాజేందర్ విజయం సాధించిన నేపథ్యంలో వద్దేపల్లి రాజేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ కాలనీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు శంకర్, కాశిరెడ్డి, ప్రదీప్, రమణారెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, హరి, ఫణి, జనార్ధన్, చంద్రప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# వరదనీటి నివారణపై ప్రత్యేక దృష్టి : జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

**-మాదాపూర్ సర్కిల్‌లో వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లను పరిశీలించిన కమిషనర్**

**శేరిలింగంపల్లి, జూన్6 ప్రభాతవార్త**

వర్షాకాల నేపథ్యంలో నగరంలో వరదనీటి నివారణపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టినట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మాదాపూర్ సర్కిల్ బాటా షోరూం, యశోద హస్పటల్, శిల్పారామం తదితర ప్రాంతాలలోని వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లను జోనల్ కమిషర్ స్నేహ శబరీష్‌తో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్‌రోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రోస్ వరద నీరు నిలువకుండా శాశ్వత చర్యలు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం చారు. త్రిశూల్ గ్రాండ్ వద్ద సైడ్ రోడ్డు ప్రతిపాదనకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, బాటా షోరూం దగ్గర సైడ్ వెంట్స్ క్లియర్ డిసిల్టింగ్ చేయాలని, విక్రమ్ హస్పటల్ రోడ్డులో కొత్త బాక్స్ డ్రైవ్‌ను త్వరగా పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శిల్పారామం వద్ద వెంట్స్ పెంచాలని, శిల్పారామం పక్కన గల స్థలంలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ ఏర్పాటుకు, శిల్పారామానికి ఎదురుగా ఉన్న ల్యాండ్‌కు క్లియరెన్స్ ఇవ్వాలని సంబందిత అధికారులకు సూచించారు.



మాదాపూర్‌లో వరదనీటి పరిస్థితులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ రోనార్డ్ రోస్

స్మయిల్‌లైన్ డెంటల్ బాక్స్ డ్రైయిన్ ప్రతిపాదనలను చేపట్టాలని, యశోద ఆసుపత్రి వరకు రహదారిని డిమార్కెషన్ చేయాలని, బస్టాప్‌ల తొలగింపు, నాలా, రోడ్డు పక్కన ఆక్రమణలను తొలగించటంపై దృష్టిసారించాలని సూచించారు. వరద నీటి ముంపు పరిస్థితులను పరిశీలించిన వారిలో కమిషనర్, జోనల్ కమిషనర్‌తో పాటు ఎస్ఈ శంకర్, డిప్యూటి కమిషనర్, జోనల్ అధికారుల బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన : కమిషనర్ దేవసేన



బడిబాట కార్యక్రమంలో భాగంగా నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ కమీషనర్ దేవసేన.

**బేగంపేట జూన్ 6, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన చేస్తున్నామని విద్యాశాఖ కమీషనర్ దేవసేన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం, అర్హత ఉన్న ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన చేయిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్రక్రమంలో భాగంగా గురువారం రాంగోపాల్‌పేట డివిజన్ నల్లగుట్టలోని ప్రభుత్వ పాఠశాలలో ఆర్జేడీ విజయలక్ష్మి, డీఈఓ రోషిణి ఇతర అధికారులతో కల్సి ఆమె విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రైయివేటు పాఠశాలల్లో అర్హత కల్గిన ఉపాధ్యాయులు తక్కువగా ఉంటారని, ఫీజుల రూపంలో అనవసరంగా డబ్బును వృధా చేసుకోకుండా ప్రతి ఒక్కరూ తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె పిలుపు నిచ్చారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, తదితర పనులను చేయించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. కొంత మంది తల్లి దండ్రులతో మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలల నుంచి ఎందుకు ప్రభుత్వ పాఠశాలల్లోకి పిల్లలను తీసుకుని వచ్చారని ప్రశ్నించగా ప్రైయివేటు పాఠశాలల్లో ఫీజులు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో కంటే ఇప్పుడు విద్యాబోధన బాగుందని తల్లి దండ్రులు సమాధానం చెప్పారు. అలాగే కొంతమంది విద్యార్థులతో మాట్లాడి వారిని వివిధ ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. 1వ తరగతికి చెందిన హర్షిత అనే విద్యార్థిని 19వ టేబుల్ చెప్పడంతోఆమె ఆశ్చర్యం వ్యక్తం చేసి బోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శౌరిని అభినందించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఐవోఎస్ సుమన్, డిప్యూటీ ఈఓ శ్రీధర్, హైస్కూలు హెచ్ ఎం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి



బండి రమేష్‌కు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తున్న శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 6, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి డివిజన్‌లో సమస్యల మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేస్‌కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధంరాజుల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఇంచార్జి బండి రమేష్ దృష్టికి గురువారం తీసుకుపోయారు. ప్రధానంగా కెపిహెచ్‌బి కాలనీకి ఎంతో ప్రతిష్టాత్మకమైన రమ్యగ్రౌండ్ ప్రహారీ కూడా పూర్తి దీనావస్థితిలో ఉందని, తక్షణమే దానికి మరమ్మతులు చేయకపోతే పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. అదేవిధంగా రమ్యగ్రౌండ్‌లోను బాత్రూంలో పూర్తిగా నిరుపయోగంగా ఉన్నాయని తక్షణమే వాటికి మరమ్మతులు చేయాలని కోరారు. కెపిహెచ్‌బి కాలనీలో 9వ ఫేస్ మెయిన్ రోడ్ మీద ఉన్న మున్సిపల్ పార్క్ గత దశాబ్ద కాలంగా ఆదరణకు నోచుకోకుండా చెత్తతో నిండిపోయిందని వెంటనే మున్సిపల్ అధికారులు పార్క్‌ను తిరిగి ఉపయోగించే రీతిలో తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కెపిహెచ్‌బి కాలనీ 6వ ఫేస్, సర్దార్ పటేల్ నగర్‌లోని మోడల్ రైతు బజార్లను పూర్తిగా నిర్వీర్యం చేసి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేసి, దాని ద్వారా వచ్చే కిరాయిలను కొందరు ప్రైవేట్ వ్యక్తులకు ధారదత్తం చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని నాయకులు తెలిపారు. తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని సత్వర న్యాయం కోసం కృషి చేస్తానని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామారావు, సురేష్, రాజేష్, సుబ్బు, వనజ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వైద్య పరీక్షలు



మంత్రి పొన్నం ప్రభాకర్‌తో నిమ్స్ వైద్య బృందం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:**

బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం నిమ్స్ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ విభాగం సీనియర్ వైద్యులు ప్రొఫెసర్ సాయి సతీస్, జనరల్ మెడిసిన్ వైద్యులు ప్రొఫెసర్ నావెల్ చంద్ర , పల్మనాలజీ సీనియర్ వైద్యులు పరంజ్యోతిల పర్యవేక్షణలోని వైద్యబృందం సాధారణ వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం నిమ్స్‌లో ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ పథకాల ద్వారా రోగులకు అందిస్తున్న సేవల గురించి డైరెక్టర్ బీరప్ప ,మెడికల్ సూపరిండెంట్ నిమ్మ సత్యనారాయణతో కలిసి వివరించారు. ఈసందర్భంగా పేదరోగులకు అందుతున్న సేవలపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

# అనుమానంతో భార్యపై కత్తితో దాడి

**శేరిలింగంపల్లి, జూన్6 ప్రభాతవార్త**

నగర శివార్లలో దారుణం చోటుచేసుకుంది. అనుమానం పెనుభూతమై తాళికట్టిన భార్యనే కడతేర్చేందుకు కత్తితో దాడిచేసిన కిరాతంగా హత్యచేయబోయాడు. కట్టుకున్న భర్తే కాలయముడై కత్తితో ఒక్కసారిగా దాడిచేయటంతో భార్య బిగ్గరగా కేకలు వేయటంతో భర్త పరారయ్యాడు. ఈ సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ పోలీస్‌స్టేషనర్ పరిధిలోని ఓల్డ్ యంఐజీ కాలనీలో నివాసముండే తులసీ (45) జగన్నాథంతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. కాగా వీరిద్దరూ కొన్నేళ్లుగా విభేదాల కారణంగా దూరంగా ఉంటున్నారు. కాగా తులసీ ఎంఐజీలో స్థానికంగా ఒక కర్రీపాయింట్ నడుపూ పిల్లలతో కలిసి జీవనం సాగిస్తుంది. భర్త జగన్నాథం తరచూ తులసీ ఉన్న చోటకు వస్తూ గొడవపడుతుండేవాడు. కాగా జూన్ 5వ తేదిన తులసీ కర్రీ పాయింట్ వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో జగన్నాథం తన వెంటన తీసుకువచ్చిన కత్తితో ఒక్కసారిగా ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఆమె గొంతు, ఛాతీ, మోచేతులపై కత్తితో పొడిగి హత్యచేసేందుకు ప్రయత్నించాడు. దాడిచేసిన సమయంలో తులసి బిగ్గరగా కేకలు వేయటంతో జగన్నాథం అక్కడి నుంచి పరారయ్యాడు. అది గమనించిన స్థానికులు తులసిని చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా ఒంటరిగా పిల్లలతో ఉంటూ కర్రీపాయింట్ నడిపిస్తున్న తులసీపై అనుమానంతోనే దాడికి పాల్పడి హత్యాయత్నం చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాలను నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

# కారు డ్రైవర్‌పై కేసు నమోదు

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:**

సిగ్నల్స్ పాటించకుండా అతివేగంగా డ్రైవింగ్ చేయడంతో ఓ కారు మూడు పల్టీలు కొట్టిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం జూబ్లీ బస్టేషన్ సమీపంలోని సికింద్రాబాద్ క్లబ్ వద్ద ఉన్న సిగ్నల్స్ ఉన్నాయి. కుషాయిగూడకు చెందిన నరేశ్ అనే కారు డ్రైవర్ (కియా) కారును కార్ఖాన నుంచి జెబిఎస్ వైపు సిగ్నల్స్ లెక్క చేయకుండా వెళ్తున్నాడు. సికింద్రాబాద్ క్లబ్ నుంచి వస్తున్న అడ్వకేట్ సుశీల్ బయటకు వెళ్లేందుకు సిగ్నల్ ఇవ్వడంతో బయటకు వస్తుండగా కీయా కారుక ఢీ కొట్టింది. దీంతో ఆ కారు వేగం ఎక్కువగా ఉండడంతో ఆ కారు ఢీవైడర్‌ను ఢీ కొట్టి మూడు సార్లు పల్టీలు కొడుతూ రోడ్డుపై రివర్స్‌లో పడింది. అందులో ఉన్న వారు గట్టిగా కేకలు వేయడంతో ప్రయాణికులు, ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకొని వారిని బయటకు తీశారు. అదృష్ట వశాత్తూ కారులో ప్రయాణం చేస్తున్న వారు స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. సిగ్నల్స్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమరాలు ఢీ కొట్టిన కారు డ్రైవర్ అడ్వకేట్ సుశీల్ ఫిర్యాదు మేరకు కియా కారు డ్రైవర్ నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు.

## సంగీత నృత్యసమ్మేళనాలతో సిద్ధేంద్ర వార్షికోత్సవాలు



సంగీత నృత్యసమ్మేళనంలో ఒక దృశ్యం

**నాంపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ అధ్యక్షురాలు డా. దేవసేన నిర్వహణలో జరిగిన ప్రముఖ సాంస్కృతిక సంస్థ సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ 42వ వార్షికోత్సవ వేడుకలకు గౌరవ అతిథులు విచ్చేసిన బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ, రాణి నల్లమోతు, శ్రీకాంత్‌రెడ్డి, డా. శ్యామ్యూల్‌రెడ్డి, నాట్యగురువు రేణుకా ప్రభాకర్, గాయకుడు బాలకామేశ్వరరావు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి సంస్థ, డా. దేవసేన గత 42 ఏళ్లగా సాంస్కృతిక రంగానికి చేస్తున్న నిర్విరామ సేవలను కొనియాడారు. సభకుముందు జరిగిన సంగీత సాంస్కృతిక సమ్మేళనంలో సంస్థ శిష్యబృందంచే ఆధ్యాత్మిక కీర్తనలు తదితర పలుఅంశాలతో శాస్త్రీయ సంప్రదాయ నృత్యప్రదర్శనలు ఆహుతులైన అశేష ప్రజానీకాన్ని అలరించి ఆధ్యాత్మిక ఆనందలోకాల్లో విహరింపజేశాయి. చివరిగా అతిథుల చేతులమీదుగా ఆయా ప్రదర్శనల్లో నాట్యప్రదర్శనలు కావించిన కళాకారులను, గాయకుడు బాలకామేశ్వరరావును ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## జాతీయ భజరంగ్ సేనా అధ్యక్షుడికి ఘన సన్మానం

**అఫ్జల్‌గంజ్, జూన్6ప్రభాతవార్త:**

నగర పర్యటన నిమిత్తం వచ్చిన జాతీయ భజరంగ్‌సేనా అధ్యక్షులు భగేంద్ర వ్యాస్, ప్రధాన కార్యదర్శి అశోక్‌శర్మలకు తెలంగాణ భజరంగ్‌సేనా ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. భారీఎత్తున్నర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్ రావుగుప్త, ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, మహిళా అధ్యక్షురాలు రంజనీ శ్రీరామ మోజు, గుజరాతీమహిళా అధ్యక్షురాలు దీపాషా, ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ ,సునీల్‌అగర్వాల్, రామేశ్వర్‌మిశ్రా, రాజారాం, దయానంద్‌రెడ్డి పాల్గొన్నారు.

## సాహితీసేవా తత్పరులు డాక్టర్ వాసా ప్రభావతి

**-విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి.రమణాచారి**



ఆచార్య ముదిగొండ శివప్రసాద్, ప్రొఫెసర్ కోలవెన్ను మలయవాసినిలకు పురస్కారాలను ప్రదానం చేస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి

**చిక్కడపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

సాహితీసేవా తత్పరులు డాక్టర్ వాసా ప్రభావతి అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. గురువారం రాత్రి వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ వాసా ప్రభావతిశాస్త్రి జయంతి సందర్భంగా చారిత్రక నవలా చక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్‌కు 'డాక్టర్ వాసా ప్రభావతి జీవత సాఫల్య ప్రతిభా పురస్కారం' అదే విధంగా ప్రముఖ సాహితీవేత్త ప్రొఫెసర్ కోలవెన్ను మలయవాసినికి 'డాక్టర్ వాసా ప్రభావతి గురుదేవోభవ గురు పురస్కారం' ప్రదానం చేసే కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.రమణాచారి పురస్కారాలను అందించి ప్రసంగించారు. మహిళల కోసం ప్రత్యేకంగా 'లేఖిని' మహిళా చైతన్య సాహితీ సంస్థ ద్వారా సాహితీ సేవ చేశారని, ఎందరో వర్ధమాన కవయిత్రులకు మార్గనిర్దేశనం చేశారన్నారు. అటువంటి రచయిత్రులను ప్రోత్సహిస్తూ ప్రతి ఏడాది 'మాతృదేవోభవ' పేరుతో పురస్కారాలను అందించే గొప్ప సంస్కారాన్ని ప్రారంభించారన్నారు. . కార్యక్రమంలో వనిత మహావిద్యాలయం పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి బండారం, ప్రముఖ రచయిత్రి శైలజ మిత్ర, పాలపిట్ట సంపాదకులు గుడిపాటి వెంకటేశ్వర్లు, సాహితికిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వాసా ప్రకాశ్, మీనాక్షి, నిర్వాహకులు మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వాసా ప్రభావతి స్మారక కవిత, కథల పోటీల విజేతలకు కూడా బహుమతులు అందించి గౌరవించారు. ఈ సందర్భంగా 'పాడనా తెలుగు పాట' పేరుతో గాయనీ గాయకులు చంద్రతేజ, లక్ష్మీపద్మజ, రాధారాణి నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని అలరించింది.

## యువతి అదృశ్యం..

**జీడిమెట్ల, జూన్ 6, ప్రభాతవార్త**

ఓ యువతి అదృశ్యమైన సంఘట సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలో నివాసం ఉండే ఎం.సత్యవతి, ఎం.రమణ దంపతుల కూతురు ఎం.పార్వతి (21) గత 5 రోజుల నుండి కనిపించడంలేదని, తల్లిదండ్రులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చుట్టు ప్రక్కల, సొంత ఊరిలో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో పార్వతి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పార్వతి ఆచూకి తెలిసిన వారు 8712663291, 9908076799 లేదా 100 కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. ఈ మేరకు సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## శ్రీగణేష్‌ను సత్కరించిన వాసవి సేవా సమితి



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న వాసవి సేవా సమితి ప్రతినిధులు తేలుకుంట సతీష్ తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 6 ప్రభాతవార్త:**

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బారీ మెజార్టీతో విజయం సాధించినందుకు గురువారం 5వ వార్డు వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అమావాస్యను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త, కాంగ్రెస్ నేతలు రేపాల వెంకటేశ్వర్లు, సాయి, చందు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



హెచ్ఎఫ్‌నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద గుర్తింపు కార్డులు అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ హైమద్

**యూసుఫ్‌గూడ, జూన్ 06, ప్రభాతవార్త :**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ తగిన విధంగా కృషి చేయడం జరుగుతుందని సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అద్యక్షులు మహ్మద్ హైమద్ అన్నారు. గురువారం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్ నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయంలో అమావాస్య సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎఫ్‌నగర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఏదైన ప్రమాదంలో ప్రమాదవశాత్తు ఎవరైన కార్మికులు మరణిస్తే వారికి ఎఫ్ఐఆర్ అయితే రూ.10లక్షలను ప్రభుత్వం తరపున అందజేయాలని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం తరపున ప్రమాదాలు జరిగినపుడు ఎలాంటి లబ్ధి పొందడం లేదని వారికి కూడా పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో చైర్మన్ యాదగిరి, ఫారుక్, రాజుగౌడ్, బంగారి, రమేష్‌నాయక్, సింగారి శ్రీను, శివాజీ, రాము, కదీర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలే మళ్లీ గెలిపించాయి



లోక్‌సభ అభ్యర్థిగా గెలుపొందిన ఈటెల రాజేందర్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న కాంటెస్టెడ్ కార్పోరేటర్ పులిగోళ్ళ శ్రీలక్ష్మీయాదవ్.

**యూసుఫ్‌గూడ, జూన్ 06, ప్రభాతవార్త :**

దేశ ప్రజల కోసం దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే మూడవ సారి బీజేపి పార్టీకి అధికారంలోకి రావడానికి దోహదపడిందని మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన ఈటెల రాజేందర్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఈటెల రాజేందర్‌ను అల్లాపూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ పులిగోళ్ళ శ్రీలక్ష్మీ యాదవ్‌తో పాటు మేడ్చల్ జిల్లా డివిజన్ సెక్రటరీ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. తన గెలుపుకు ఎంతో సహాయ సహకారాలు అందించినందుకు బీజేపి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మోహన్‌గౌడ్, కృష్ణశర్మ, రామకృష్ణ, శివయాదవ్, భాస్కర్, పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థల్లో ఎస్సీ,ఎస్టీ బిసిలకు అన్యాయం

**-పీపుల్ సునామీ పార్టీ అధ్యక్షులు సిహెచ్.భూపాల్‌గౌడ్**





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న భూపాల్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతావార్త:**

న్యాయవ్యవస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆల్‌ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ అధ్యక్షులు సిహెచ్.భూపాల్‌గౌడ్ విమర్శించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత, బహుజనులకు సంబంధిచిన చాలా విషయాల్లో కోర్టులు తీర్పులు ఇస్తాన్నా ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అయినప్పటికా ఆయా కోర్టులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసిలకు న్యాయస్థానాలను ఆశ్రయిస్తే వారి కేసులను జ్యాపం చేయడం వంటివి జరుగుతున్నాయని కావున అందరికీ న్యాయం జరిగేలా న్యాయవ్యవస్థలో సమూలమైన మార్పులు చేయాలని భూపాల్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## మహాకాళీ ఆలయంలో రుద్రహోమం...



అమావాస్య సందర్భంగా మహాకాళీ అమ్మవారి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం.

**బేగంపేట జూన్ 6, ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా రుద్రహోమం నిర్వహించారు. ఈ హోమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేసారు. ప్రతి అమావాస్యకు అమ్మవారి ఆలయంలో హోమం నిర్వహిస్తుంటారు. ఈ హోమం కార్యక్రమాన్ని కన్నులారా వీక్షించి తరించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు.

## రికాబ్‌గంజ్‌లో అన్నదానం

**చార్మినార్, జూన్ 6 ప్రభాతవార్త :** పాతబస్తీ రికాబ్‌గంజ్‌లో అమావాస్య సందర్భంగా గురువారం కుంభమేళ అగ్రవాల్ బంధు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంభమేళ అగ్రవాల్ బంధు అధ్యక్షులు పంకజ్ కుమార్ అగర్వాల్, వ్యాపారులు రాజ్‌కుమార్ భట్టడ్, పవన్ భట్టడ్, సునీల్, బాలాజీ, శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మల్లేశం

# విద్యా దోపిడీని అరికట్టాలి

## సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేషం

**నర్సాపూర్, జూన్ 6 ప్రభాతవార్త :** నూతన విద్యా సంవత్సరం మొదలుకాకముందే ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలల యజ మానులు విద్యతో వ్యాపారం చేస్తున్నారని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేషం అన్నారు. గురు వారం నర్సాపూర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో రాజ కీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలలో విచ్చలవిడిగా ఫీజులు పెంచుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద విద్యార్థులకు ఉచితంగా సీట్లు కేటాయించాలని ఉన్నా ఎక్కడ అమలు కావడంలేదని చెప్పారు. జిల్లాలో ఎంతోమంది పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో చది వించడానికి ఫీజుల కోసం అప్పులు తెచ్చి చదివిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు అధికంగా ఫీజులు పెంచుతూ దోపిడీ చేస్తున్నారని వివరించారు. ఈ విద్యాదోపిడీపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శిక్షణా తరగతుల కార్య క్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నర్సమ్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, డి.మల్లేషం, సంతోష్, వాసు, నాయకులు దాసు, శేఖర్, రాములు, శుకూర్, శంకరయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

# మున్సిపల్ డ్రైవర్లకు వేతనాలు పెంచాలి

## -ఎఐటియుసి జిల్లా నాయకులు



మాట్లాడుతున్న ఏఐటియుసి జిల్లా నాయకులు

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 6, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని ఏఐటియుసి జిల్లా నాయకులు ఆనంద్ చిరంజీవి డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనంద్ చిరంజీవి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిత్యం రోడ్డు, మురుగు కాల్వలు శుభ్రం చేస్తున్న కార్మికులపై చిన్నచూపు తగదన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈఎస్ఐపిఎఫ్ లేని కార్మికులందరికి ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓను అమలు చేయాలన్నారు. ప్రతి నెల కార్మికులకు ఈఎస్ఐపిఎఫ్ ఇతర కాస్మోటిక్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు అశోక్, ప్రేమ్ కుమర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

## -మంజీరా సొసైటీ ఇన్‌ఛార్జి జితేందర్‌రెడ్డి



అందుబాటులో ఉన్న వరి విత్తనాలు

**కొల్చారం, జూన్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని మంజీరా సొసైటీలో వరివిత్తనాలు అందుబాటులో ఉన్నాయని మంజీరా సొసైటీ ఇన్‌ఛార్జి జితేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేఎన్ఎం 118 దొడ్డు రకం (25 కేజీలు), ఆర్ఎన్ఆర్ 1638 సన్నరకం (25 కేజీలు), జేజీఎల్ 27356 సన్నరకం (25 కేజీలు), సూపర్ అమాన్ సన్న రకం (10 కేజీలు), అమాన్ గోల్డ్ సన్న రకం (10 కేజీలు), జైభీమా దొడ్డు రకం (10 కేజీలు) వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి


సిద్దిపేట కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జూన్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సర్వేనంబరు 643లోగల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమించుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో ఏవోకు ఎఐఎస్ఎఫ్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు స ంగెం మధు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ నిర్మాణాలు చేపట్టి అక్రమించిన వారిపై అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా చేపట్టే పలు ప్రభుత్వ నిర్మాణాలకు భూములను కేటాయించాలన్నారు.

# జనసేన నాయకుల సంబరాలు

**సిద్దిపేట రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :**

అంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం అ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ముర్కార్ సాయి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో ఎపిలో పార్టీ మరింత పటిష్టం అవుతుందన్నారు. జనసేన అధినేత పవన్ అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం కోసం రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. కార ్యక్రమంలో అశోక్, బాబు, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సంబరాలు చేసుకుంటున్న జనసేన పార్టీ నాయకులు


బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఎచ్ఎం రవీందర్‌గౌడ్


మొయినాబాద్‌లో బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి


బడిబాట కార్యక్రమంలో ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కొడంగల్‌లో బడిబాట రా ్యలీ నిర్వహిస్తున్న ఎంఈఓ, మున్సిపల్ కమీషనర్

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

## రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల్లో బడిబాట ర్యాలీ

**బొంరాస్‌పేట్, జూన్6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్ర మంను మండల పరిధిలోని పూర్యానాయక్‌తాండ పాఠశాలలో గురువారం 6వ తేది నుండి ఈ నెల 19వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు రవీందర్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలు సంవత్స రానికి రెండు జతల యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్, నాణ్యమైన విద్యాబోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉచితంగా బోధన ఉంటుందన్నారు. ప్రతి బడిఈడు పిల్లలను తమ తల్లిదండ్రులు పనికి పంపించకుండా బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిందేందుకు కృషిచేయాలని అయన కోరారు.

### మొయినాబాద్‌లో బడిబాట కార్యక్రమం

**మొయినాబాద్, జూన్ 6, ప్రభాతవార్త** మొయినాబాద్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం మండల విద్యాధికారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనకమామిడి, ప్రాథమిక పాఠశాల కనకమామిడి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుకూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అజీత్‌నగర్ మరియు ప్రాథమికోన్నత పాఠశాల నాగిరెడ్డి గూడాలను సందర్శించి సమన్వయ సమావేశంలో పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

### షాబాద్‌లో..

**షాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తాయని మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే బడిబాట కార్యక్రమం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అయితే ఇంటర్, డిగ్రీ చదివిన వారే పాఠాలు బోధిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో అయితే బీఈడీ చదివిన వారు బోధిస్తారన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత ఉపా ధ్యాయులపైనే ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోవింద్, యామిని, హన్మంత్, ప్రశాంత్, లక్ష్మి, హీన, ఉపాధ్యాయులు నర్సింలు, సీఆర్పీ లింగం, పంచాయతీ కార్యదర్శి అనిత, అంగన్ వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### కొడంగల్‌లో..

**కొడంగల్, జూన్ 6ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం కొడంగల్‌లో బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రం నుంచి చేపట్టిన ర్యాలీ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఎంఈఓ రాంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్‌లు మాట్లా డుతు గ్రామాల్లో బడిబయట ఉన్న పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. గ్రామాల్లో బాలకార్మికులు లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో మెప్మా, ఐకేపీ, ఎంఆర్సీ సిబ్బందితో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో బడిబాట అవగాహన కార్యక్రమం

**షాద్‌నగర్, జూన్ 6, (ప్రభాతవార్త) :** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట అవగాహన కార్యక్రమాన్ని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రాయికల్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ ఆధ్వర్యంలో మొదటి రోజు అయిన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పూరవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా చిన్నారులను బడిలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ బన్సీలాల్, ఎంఈఓ శంకర్‌రాథోడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పంచాయతీ సెక్రటరీ శ్వేత, అంగన్‌వాడీ టీచర్లు మమత, సుజాత, ఆదర్శ అమ్మ పాఠశాల కమిటీ సభ్యులు యశోదమ్మ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యకర్త చింతకాయల వెంకటేష్, గ్రామపెద్దలు యాదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.


బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, తదితరులు.

# బడి బయట విద్యార్థులను బడిలో చేర్పించాలి

## మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌పల్లి, జూన్ 06 ప్రభాతవార్త;** బడి బయట గల విద్యార్థులను బడి లో విద్యార్థుల తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని మండల విద్యా ధికారి చంద్రప్ప అన్నారు. గురువారం కోట్‌పల్లి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమానికి ప్రారంభించి అయన మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం 6వ, తేది నుండి ఈనెల 19 వరకు గ్రామస్థాయిలో పాఠశాలలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. బడి బయట గల విద్యార్థులను బడిలో చేర్పించాలన్నారు. అదేవిధంగా అంగాన్‌వాడీ పిల్లల్ని బడిలో చేర్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదువు తున్నటు వంటి విద్యార్థుల ఇంటిని సందర్శించి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు చూడలన్నారు. ప్రభు త్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజ నం, రెండు దుస్తులు, డిజిటల్ క్లాస్‌రూమ్, ఖరిదైన విద్యార్థులు కూర్చోవడానికి డ్యూయల్ డెస్కులు బాలికలకు మార్షల్‌ఆర్ట్స్ మొదలైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అయన పేర్కొన్నారు, ఈకార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు బాలేశ్వరమ్మ, ఆదర్శ పాఠశాల చైర్మన్ శాంతమ్మ, కేజీబీవి పాఠశాల ప్రిన్స్‌పాల్ పల్లవి, సరిత, భ్రమ రాంబిక, ప్రియాంక, ఖలిమోద్దిన్, స్వాతి, నరేందర్‌గౌడ్, లక్ష్మణ్, అంజయ్య, కృష్ణయ్య, మల్లేశం, శ్రీలత, ఉమామహేశ్వరి, స్వాతి, సీఆర్పీ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు,

# మొదటి రోజు మొక్కుబడిగా 'బడిబాట'

## ఎంపిపి, ఎంపిటిసి, ప్రజా ప్రతినిధులు గైర్హాజరు

**బంట్వారం, జూన్ 6 (ప్రభాత వార్త):** ప్రభుత్వ పాఠశాల ను పకడ్బం దీగా నిర్వహించాలనే ఉద్దేశంతో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని కొనసాగిస్తుంది. అయితే పాఠశాల ఉపాధ్యాయుల నిర్వహకంతో మండలంలో మొదటి రోజు మొక్కు బడిగా బడిబాట కొనసాగింది. ఇప్పటికే పదవ తరగతి ఫలితాల్లో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో ఉండడంతో ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తీరుపై తీర విమర్శలు చేస్తున్నారు. ఈసారైనా మంచి ఫలితాలు రావాలని అందుకు ఉపాధ్యాయులు తగిన విధంగా విద్య బోధన చేయాల్సిన అవసరం ఉందని పలువురు విద్యా ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గురువారం మోదటి రోజు ప్రారంభమైన బడిబాటలో ఉపాధ్యాయులు కేవలం బ్యానర్లు పట్టుకొని ఫోటోలు దిగి, బడిబాట ముగిసిందనే విధంగా వ్యవహరించారు. ప్రధానంగా మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ముందు బ్యానర్ తో ఫోటోలు దిగి చేతులు దులుపు కున్నట్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పి యాదగిరి విమర్శిస్తున్నా రు. ఉదయం ఎంఈఓ చంద్రప్ప, పాఠశాల ఉపాధ్యాయులు ఒకరు ఉండి ఫోటోలు దిగి ఇంటి దారి పట్టారు. ఉదయం 11 గంటలకే పాఠశాలకు తాళం వేసీ వెళ్ళిపోయారు. మొదటి రోజు గ్రామాల్లో బ్యానర్‌తో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, బడీడు పిల్లల్ని గుర్తించేం దుకు ఇంటింటికి వెళ్ళి అందరిని బడిలో చేర్పించేలా పేర్లు నమోదు చేయాల్సి ఉంది. అయితే అవేమి చేయకండా, ఎంఈవో చంద్రప్ప కేవలం ఫోటోలు దిగి వెళ్ళిపోయారు. స్థానిక ఎంపీపీ ప్రభాకర్, పంచా యతీ కార్యదర్శి గోపాల్, ప్రత్యేక అధికారులకు సమాచారం ఇవ్వకపో వడంతో వారు కార్యక్రమానికి హాజరు కాలేరు. దీన్ని బట్టి చూస్తే మండల కేంద్రంలోనే ఇలా ఉంటే, ఇతర గ్రామాల్లో ఎలా ఉంటుందని వారు మండిపడుతున్నారు. బడిబాట మొక్కుబడిగా కొనసాగుతుందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉపాధ్యా యులు తమ విధుల ను సక్రమంగా నిర్వహించాలని వారు కోరుతున్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి

## బంగారు భవిష్యత్తును ఇవ్వండి : ఎంపిటిసి

**కోట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త;** విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల బంగారు భవిష్య త్తును ఇవ్వాలని బార్వాద్ ఎంపీటీసీ నర్సింహరెడ్డి అన్నారు. గురు వారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్ర మాన్ని ప్రారభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర బడ్జెట్ 15, శాతం కేటాయించడం శుభపరిణామం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మౌలిక సదుపాయాలు త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుత్తు మరమ్మ త్తులు, డిజిటల్ తరగతులు, రంగులతో ప్రభుత్వ బడుల రూపురేఖలను పూర్తిగా మార్చి వేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. దానికి సంబంధించి కొన్ని పనులు ప్రారంభమైనవి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య, ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే లభిస్తుందన్నారు. ప్రైవేటు పాఠ శాలల్లో కేవలం అంగు అర్భాటాలు తప్ప విద్యార్థి సంపూర్ణ మానవు నిగా తీర్చి దిద్దలేవన్నారు. విద్యార్థిని అన్ని రంగాలల్లో సంపూర్ణ మాన వునిగా ఒత్తిడిలకు తట్టుకునే వ్యక్తిగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే వారిగా భారతదేశానికి శక్తివంతమైన యువకుల్ని అందించే శక్తి కేవలం ప్రభుత్వ పాఠశాలకే ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఎచ్ వెంకట్ రత్నం, ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి, సీని యర్ ఉపా ధ్యాయులు వేణుగోపాల్, రాంచెందర్, అనిత, రాజశేఖర్, విజయ, ఫరూక్, మల్లికార్జున, శివకుమార్, బందయ్య, లక్ష్మయ్య, కిష్టారెడ్డి, నాగేష్, పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు,

# నేడు మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**ధారూర్, జూన్ 6, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో నర్సింలు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 11.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి మండలం లోని ఎంపిటిసిలు సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో తప్ప నిసరిగా హాజరుకావాలని చెప్పారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బహుమతులు పంపిణీ

**బొంరాస్‌పేట్, జూన్6, ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఎస్ ఎస్ కంప్యూటర్స్ అధ్వర్యంలో 45 రోజుల పాటు విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. శిక్షణకాలం పూర్తిచేసుకున్న విద్యా ర్థులకు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జయకృ ష్ణ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండడం వలనవారు సొంతంగా స్వయం ఉపాధి పొందవచ్చు అన్నారు. గ్రామీణా ప్రాంతలో కంప్యూటర్ శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేసినందుకు యాజమాన్యంను అభినందించారు. ఇందు లో ఎంఎస్ ఆఫీస్, డిసిఏ, పిజిడిసిఏ, ట్యాలీ, డీటీపి, ఫోటోషాప్ వంటిత దితర కోర్సులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందిం చడం జరిగిందని వారు తెలిపారు. విద్యార్థులు, నిర్వహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం

**బొంరాస్‌పేట్, జూన్ 6, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరంకు సంబంధించి నూతన అడ్మిషన్స్ ప్రారంభమైనట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, బొంరాస్‌పేట్ ఉన్నత పాఠశాల జీఎచ్ఎం హరిలాల్‌తో కలిసి పదవతరగతి పాసైన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో చేరాలని వారిని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు స్కాలర్‌షిప్ సౌకర్యంతోపాటుగా, నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, రవి, క్రిష్ణ, నరసమ్మ తదితరులు పాల్గోన్నారు.

# వీర్లపల్లిలో మాజీ ఎంపిటిసి మృతి

## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, జూన్ 6, ప్రభాతవార్త** నందిగామ మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి దుబ్బ నరసింహులు (70) మృతి చెందినట్లు మాజీ సర్పంచ్ కుమారుడు సి నరసింహులు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత నరసింహులు మృతి చెందారన ్న సమాచారం తెలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నరసింహులు మృతి కాంగ్రెస్ పార్టీకి తీర ని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొని యాడుతూ ఆయన అంత్యక్రియల ఏర్పాట్ల నిర్వహనకు అయ్యే ఖర్చు లను ఎమ్మెల్యే భరించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ కుమా రుడు నర్సింలు మాజీ సర్పంచ్ నవాజ్‌రెడ్డి మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్‌గౌడ్ వెంకట్ రెడ్డి మల్లేష్ అన్వర్ పాష గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి ఆవు మృతి

**కేశంపేట, జూన్ 6, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో గురువారం పిడుగు పడి రైతు వద్ద శ్రీనివాసులకు చెందిన ఆవు మృతి చెం దింది. దీని విలువ 70,000 వేల వరకు ఉంటుందన్నారు. ఆవు మృతి చెంద డంతో తను జీవనో పాధిని కోల్పోయానని ప్రభుత్వం అధికారులు ఆర్థి క సాయం అం దించి తమ కుటుం బాన్ని ఆదుకోవాలని రైతు ప్రభుత్వాన్ని కోరారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

**కొడంగల్ రూరల్, జూన్ 6 (ప్రభాత వార్త):** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వృద్దురాలు మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలోని ఇందనూర్ గ్రామ సమీపంలో జరిగింది. ఎస్ఐ భరత్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు బుధవారం రాత్రి పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇందనూర్ కల్వర్టు సమీపంలో ఓ గుర్తు తెలియని 60 సంవత్సరాల వృద్దురాలి మృ తదేహం రోడ్డుపై పడి ఉండగా గమనించిన పోలీసులు వాహనం ఢీకొని మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. మృతదేహాన్ని కొడంగల్ ప్రభు త్వాసుపత్రిలోని పోస్టుమార్టం గదికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వృద్దురాలి ఆచూకి తెలిస్తే 8712670046, 8712583263 నెంబర్‌లకు సమారాం అందించాలని కోరారు.

# నెమలిని కాల్చుకు తిన్న ఆనవాళ్లు

## -విచారణ చేపట్టిన అటవీశాఖ అధికారులు

**చౌడపూర్ జూన్6, ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని పాచావ్ కుంట తండా శివారులో జాతీయ పక్షి నెమలిని కాల్చుకు తిన్నట్టు ఆనవాళ్ల ఉండడంతో సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తులో అదే తండాకి చెందిన ఇద్దరు అనుమానితులను విచారిస్తున్నారు. ఘటన స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ తగిలి నెమలి చనిపోయిందా? లేక చనిపోయిన నెమలిని కాల్చుకు తిన్నారా? అనే అంశాలపై విచారణ చేపట్టినట్లు ఫారెస్ట్ అధికారి ప్రవీణ్ తెలిపారు. దర్యాప్తు అనంతరం నేరం రుజువైతే దోషులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీ జంతువులను వన్య ప్రాణులను వేటాడితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

# చిన్న జీయర్ స్వామి సేవలో ఎంపి ఈటల రాజేందర్

**శంషాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :**

బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన మాజీ మంత్రి ఈటల రాజేందర్ గురువారం ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ఆశ్రమానికి విచ్చే సిన ఈటల రాజేందర్‌కు పండితులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ టల రాజేందర్‌కు చిన్నజీయర్ స్వామి పూలమాలవేసి ప్రసాద వితరణ చేశారు.


ఇంటరమీడియట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# కార్పొరేట్ కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలి

**సిద్దిపేట రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించి ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ కోరారు. జిల్లాలోని అనుమతి లేని నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి చేయాలన్నారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలను కల్పించాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు అదేశాలను పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు కళాశాలలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో అందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామగళ్ల నరేష్, వేల్పుల ప్రసన్నకుమార్, శిరీష, చట్ల సమ్మయ్య ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే పేద విద్యార్థులకు మేలు : ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**కొండపాక, జూన్ 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాలని మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం దుద్దెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల అధ్వర్యంలో చేపట్టిన ప్రొపెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పెద బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్‌కు ఉతమిచ్చిన వారం అవుతామన్నారు. గత సంవత్సరం దుద్దెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బృందం బడిబాటలో ఎక్కువమంది విద్యార్థులను నమోదు చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరంలో కూడా బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. అదే విధంగా సిర్సనగండ్ల ఉన్నతపాఠశాల, కొండపాక బాలుర ఉన్నత పాఠశాల, దుద్దెడ ప్రాథమిక పాఠశాలలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి

## ఎంపిడిఓ, ఎంఈఓ పిలుపు

**కేశంపేట, జూన్6, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మనోహర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ అధ్యక్షురాలు లతితమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఆరవ తరగతితో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అనం తరం విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామ కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు

## తహసీల్దార్ విజయ్‌కుమార్

**కొడంగల్, జూన్ 6ప్రభాతవార్త**

మండలంలో పెండింగ్‌లో ఉన్న వివిధ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పెండింగ్ సమస్యలపై రెవెన్యూ సిబ్బందితో ప్రత్యే క సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యతో పాటు ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా పాలన అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ నర్సిములు, ఆర్ఐ రాఘవేందర్‌రావు, సిబ్బంది గోపాల్ పాల్గొన్నారు.


బోరంచ నల్లపోచమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన పోచమ్మ దేవాలయం

**మనూర్, జూన్ 6, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో 7 వారాల జాతర ఉత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. 7వారాల జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం 4వ వారం జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారి అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలతో పోతురాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్ధుస్వామి, నాగయ్యస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ మూడు అంబరయ్య సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

## మల్లికార్జునస్వామి ఆలయానికి నీటి శుద్ది యంత్రం అందజేత



అన్న ప్రసాద వితవరణ వద్ద ఏర్పాటు చేసిన నీటి శుద్దీకరణ కేంద్రం

**కొమురవెల్లి, జూన్ 6, ప్రభాతవార్త :** మండల కే ంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయం అన్నప్రసాద వితరణశాల వద్ద భక్తులకు శుద్దీ చేసిన తాగు నీటిని అందించడానికి వరంగల్‌కు చెందిన భక్తులు యష్‌పాల్ వీరగోని, సోనియా రూ.4లక్షల వ్యయంతో నీటి శుద్దీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు శుద్దీకరణ చేసిన తాగునీటి అందించాలన్న ఉద్దేశంతో సొంత ఖర్చులతో ఏర్పాటుచేయించారు. దీంతో ఈవో బాలాజీ చేతులమీదుగా గురువారం ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జన్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల పాలవుతున్న విలువైన చెరువు మట్టి


రోడ్డు పక్కన మట్టి కుప్పలు

**బెజ్జంకి, జూన్ 6, ప్రభాతవార్త :** రైతులకు ఎంతో మేలుచేసే సారవంతమైన చెరువు మట్టి మండలంలో అక్రమమార్కుల పాలవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని చెరువు నుంచి తీస్తున్న మట్టిని ట్రాక్టర్ల సహాయంతో రోడ్డుకు ఇరువైపుల పోసి నిల్వ చేసుకుంటున్న కొంత మంది అక్రమార్కులు రాత్రి సమయాల్లో టిప్పర్ల సహాయంతో తరలిస్తున్నారని వాపోతున్నారు. రైతులకు ఎంతో ఉపయోగపడే మట్టి అక్రమార్కుల పాలవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విలువైన నల్ల మట్టి అక్రమార్కుల చేతికి వెళ్లకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎంపిని కలిసిన ఎమ్మెల్యే


జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 6 ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్‌శెట్కార్‌కు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి, డీసీసీ ప్రధానకార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంపీ సురేష్‌శెట్కార్ నివాస గృహంలో ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి కలిసి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**హుస్నాబాద్, జూన్ 6,ప్రభాతవార్త :** అన్నదానాన్ని మించిన దానం లేదని.. అమావాస్య రోజు ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేస్తే మంచి జరుగుతుందని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు అన్నారు.గురువారం అమావాస్య సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద గల సుప్రియ సూపర్ మార్కెట్ ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్న పెట్టడంలో వచ్చే ఆనందం మరి దేంట్లోను రాదన్నారు. కార్యక్రమంలో అన్న దాతలు కొండ రవీందర్, నీరుమల్ల నాగరాజు, కొండ్లె రాజేశ్వర్, తేరాల మారుతి, నార్ల లక్ష్మీనారాయణ, గౌరిశెట్టి రవీందర్, కొండూరి మహేందర్, భాను, సంపత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ...

**వెల్దుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘం సభ్యులు ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా గురువారం అమావాస్య కావడంతో స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు హరిబాబు, రమేష్, గణేష్, రాకేష్, నాగరాజు, శ్రీనివాస్, సురేష్, ప్రదీప్, ప్రభాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

**హుస్నాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :**
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హుస్నాబాద్ క్రీడల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కేడం లింగమూర్తి అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో నిర్వహించిన కృష్ణ కబడ్డి సమ్మర్ కోచింగ్ సెంటర్ ముగింపు కార్యక్రమంలో లింగమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్మీలో పని చేస్తున్న సాయికృష్ణ పంపించిన క్రీడా దుస్తులను సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న క్రీడాకారులకు అందజేశారు. క్రీడాకారులు మాట్లాడుతూ సమ్మర్‌లో కోచింగ్ క్యాంప్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నామని, ఇలాంటి కోచింగ్ క్యాంప్‌లు తరచుగా నిర్వహించడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం లింగమూర్తి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో సమ్మర్ కబడ్డి సెంటర్‌ను నిర్వాహకులు కృష్ణ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు విలువలతో కూడిన జీవితం సాధించుకోవచ్చన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రానున్న రోజుల్లో హుస్నాబాద్‌లో స్విమ్మింగ్ పూల్‌తో పాటు క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బంక చందు, వెన్న రాజు, కమిటీ కోచ్ మడప కృష్ణ, మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు, శ్రీనివాస్, సంపత్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి

## రఘునందన్‌రావు గెలుపునకుకృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : పలుగు గోవర్ధన్‌రెడ్డి

**గుమ్మడిదల, జూన్ 6 ప్రభాతవార్త:** మెదక్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు గెలుపునకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ఆ పార్టీ మండల అధ్యక్షులు పలుగు గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం గుమ్మడిదలలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎంపీగా రఘునందన్‌రావు గెలుపునకు సహకరించిన నాయకులు, ఆయా గ్రామాల్లోని శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులుకు, యువతకు, మహిళా కార్యకర్తలకు, ప్రజలకు ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కావలి ఐలేష్, భాస్కర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిగారి రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి ఉదయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు బాల్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, తాళ్ల నరసింహ, డాక్టర్ లక్ష్మీనారాయణ, కుమ్మరి భాగయ్య, వీరన్నగూడెం రాజు తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తల సమిష్టికృషితోనే బిజెపి గెలుపు

**రామాయంపేట, జూన్ 6, ప్రభాతవార్త :** మెదక్ ఎంపీ రఘునందన్‌రావు గెలుపు కోసం ప్రతి బూత్ అధ్యక్షుల నుండి, కార్యకర్తల వరకు నిర్విరామంగా అహర్నిషలు కష్టపడడంతోనే సాధ్యపడిందని పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి శీలం అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం నాడు రామాయంపేట పట్టణంలో బిజెపి బూత్ అధ్యక్షుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతోనే కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఈ ఘనవిజయం సాధ్యమైంది తప్ప కేవలం ఏ ఒక్కరి కృషి వల్ల ఇది సాధనయం కాలేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రామాయంపేట పట్టణ అధ్యక్షుని వైఫల్యాల వలన అందరిని కలుపుకోలేకపోవడం వలన బిజెపి అధికంగా ఓట్లు సంపాదించలేక పోయిందన్నారు. తర్వాత జరిగిన పరిణామాల దృష్ట్యా పార్టీ ప్రక్షాళన కోసం బిజెపి అధిష్టానం కొత్త అధ్యక్షునిగా భానుచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా శీలం అవినాష్‌రెడ్డి, పట్టణ కొత్త కమిటీలను నియమించడం ద్వారా వీళ్లందరి కృషి ఫలితమే రఘునందన్‌రావు విజయమన్నారు. ప్రతిబూత్ అధ్యక్షులను నియమించి తద్వారా అందరూ కార్యకర్తలు, సీనియర్ నాయకుల కృషి కష్టం ఫలితం కారణంగా రఘునందన్‌రావు చరిష్మా, ప్రధానమంత్రి మోడీ గారి చరిష్మా కారణంగా మాత్రమే ఈ విజయం సాధ్యమైందని పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం అవినాష్‌రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంచార్జి వేముల సిద్దరాములు, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, సీనియర్ నాయకుల ఆకుల రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఒలిచే సతీష్‌రావు, టంకరి లింగం, ఓబిసి పట్టణ అధ్యక్షుడు డి. నాగరాజు, బూత్ అధ్యక్షులు ఎ. అనిల్, బి. అనిల్, కె. నితిన్, వెలుముల రమేష్, పట్టణ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి నాయకులు


గవ్వలపల్లిలో విద్యార్థులచే బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి
### ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి

**చిన్నశంకరంపేట, జూన్ 6,ప్రభాతవార్త:** బడీడు పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శివకుమారి తెలిపారు. గురువారం నాడు చిన్నశంకరంపేట, గవ్వలపల్లిలో చిన్నారులచే బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అంగన్‌వాడీలో చిన్నారులకు అన్ని సౌర్యాలు కల్పిస్తున్నామని, తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, జూన్ 6, ప్రభాతవార్త :** పట్టణంలోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో జేష్టమాస అమవాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు,అన్నదానం నిర్వహించారు. ఉదయం గణపతిపూజ, నవగ్రహ పూజ, పంచామృతాభిషేకం, చందన లేపనం, అలంకరణ, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, హారతీ వంటి, భజన నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం అమవాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు, ప్రజలు స్వీకరించారు.ఈ పూజారి గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ అమావాస్య రోజున అన్నదానం చేస్తే కలిగే విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుమ్మరి సంజీవ్, కుమ్మరి జ్ఞానేశ్వర్, వంజరి శ్రీనివాస్‌గోపాల్, సధానందం, గొల్ల సత్తయ్య యాదవ్, పాముల రమేష్, శేషుగౌడ్, నవీన్‌గుప్త, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కొండపాక, జూన్ 6, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఎన్నో రకాల ఉపయోగాలున్నాయని కుకునూరుపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు సత్తయ్య, శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వారు అమ్మ అదర్శ పాఠశాలల కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదువుకున్న ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన గుణాత్మకమైన విద్య లభిస్తుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని వివరించారు. అనంతరం బడి బాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు రావాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని విద్యార్థులకు వివరిస్తు బడి బాట కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ అదర్శ పాఠశాలల కమిటీల చైర్మన్‌లతోపాటు ఉపాధ్యాయులు శ్రీనివాస్, శంకర్, రామచంద్రం, పద్మ, బాలక్రిష్ణ, శ్రీనివాస్, షాదుల్లా బాబా, సత్యనారాయణరెడ్డి, మల్లారెడ్డి, స్వామి, వెంకటేశ్వర్లు, నరేష్, సంధ్యారాణి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ ర్యాలీ

**సిద్దిపేట రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం శివాజీనగర్‌లోని బ్రహ్మకుమారీస్ అధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా సాయి విఘ్నేశ్వర సొసైటి పిల్లలు తదితరులు మొక్కలను నాటి నాటిన మొక్కలను పరిరక్షించాలని కోరుతూ పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంస్థ నిర్వాహకురాలు బికె.భవాని మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరిది అన్నారు. భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. ఐదు నిమిషాలు యోగ ధ్యానం చేయాలన్నారు. శివాజీనగర్‌లోని ప్రతి ఇంటికి తులసి మొక్కలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బికె.స్వప్న, బికె.ప్రవంతి,అంగన్‌వాడీ టీచర్ శైలజ, బిందు, రాజు,అంజన్న,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య : డిఇవో

**కొల్చారం, జూన్ 6 ప్రభాతవార్త:**
ప్రభుత్వపాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి నీల కంఠం అన్నారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కొల్చారంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, ఎస్ఐ మహమ్మద్‌గౌస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లోచేరాలన్నారు. అనంతరం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండలస్థాయి ఉపాధ్యాయులకు, వీవోలకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి నాగరాజు, జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఏఎంవో సుదర్శనమూర్తి, డీఎస్‌వో రాజిరెడ్డి, తహ సీల్దార్ గఫార్ మియా, ఎస్ఐ మహమ్మద్‌గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ బడిబాటలో రాజువారి కార్యక్రమాలు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ఉంటాయని, ఈకార్యక్రమాలు 11వ తేదీవరకు జరుగుతాయన్నారు. పిల్లలు బడిలో ఉండాలని, చదువు ప్రాముఖ్యతను వీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో పనిచేసి ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మండలంలో ప్రారంభమైన బడిబాట...

**వెల్దుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:**
మండలపరిధిలోని శేరిలా గ్రామంలో గురువారం ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళుతూ ప్రతి తల్లిదండ్రులను కలుస్తూ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో తీర్చి దిద్దడం జరుగుతుందని వివరించారు.

ప్రతి పాఠ శాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా బోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని గ్రామంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను, ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందే సౌకర్యాలైన పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం తదితర అంశాల గురించి వివరించారు.అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలంటూ ర్యాలీ తీయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కొల్చారంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


వెల్దుర్తిలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పత్తి విత్తుకుంటున్న తీరును పరిశీలిస్తున్న ఏడిఏ నూతన్‌కుమార్

## పంటల సాగుకు నడుం బిగించిన రైతులు

**మనూర్, జూన్ 6, ప్రభాతవార్త:** తొలకరి వర్షాలు కురవడంతో రైతులు పంటల సాగుకు నడుం బిగించారు. గ్రామాల్లో రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో పత్తి విత్తనాలు విత్తుకుంటుండగా వ్యవసాయ సహాయ సంచాలకులు నూతన్‌కుమార్ మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మండలంలోని మాయికోడ్‌లో విత్తన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఏడిఏ పలు సూచనలు, సలహాలు అందచేశారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ

**నారాయణఖేడ్, జూన్ 6 ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్ భారీ మెజార్టీతో గెలువడంతో నారాయణఖేడ్ పట్టణంలో నేడు విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ సురేష్ శెట్కార్ జహీరాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో నారాయణఖేడ్ ప్రాంత కాంగ్రెస్ నాయకులు సంబురాలకు సిద్దమయ్యారు. నారాయణఖేడ్ పట్టణంలోని జంట గ్రామమైన మంగల్‌పేట భవాని ఆలయం నుంచి రాజీవ్‌చౌక్ మీదుగా, బసవేశ్వరచౌక్, శివాజీ చౌక్ వరకు విజియోత్సవ ర్యాలీ 12 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి. సంజీవ రెడ్డి పాల్గొంటారని అన్నారు. విజయోత్సవ ర్యాలీ కార్యక్రమానికి కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల బాధ్యులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రేపు, ఎల్లుండి విద్యుత్ సరఫరాలో అంతరాయం

**హుస్నాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మున్సిపాలిటీతో పాటు హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలలోగల 132కెవి సబ్ స్టేషన్‌లలో మెయింటనెన్స్ పనుల కారణంగా ఈనెల 8వ, 9వ తేదీలలో (శని, ఆది వారాలు) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిఈఈ దుర్గా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో విద్యుత్ అంతరాయం విషయంలో వినియోగదారులు విద్యుత్‌శాఖకు సహకరించాలని కోరారు.

## స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేత

**వెల్దుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 2007-08 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు స్నేహితుడి తల్లి మృతి చెందడంతో ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం తోటి స్నేహితులు బాధిత కుటుంబం దగ్గరకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో సంపత్, శ్రీకాంత్, నరేష్, మహేష్, కృష్ణ, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం : ఎఇ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 6, ప్రభాతవార్త :** నేడు(శుక్రవారం) రామాయంపేటలో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నదని, ప్రజలు గమనించాలని విద్యుత్ శాఖ ఏఈ పెంట్యానాయక్ తెలిపారు. పట్టణంలోని 132/33 సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా రామాయంపేటతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని గుల్పర్తి, మండల పరిధిలోని అక్కన్నపేట, తొనిగండ్ల, లక్ష్మాపూర్, కాట్రియాల, పర్వతాపూర్, కోనాపూర్, జాన్సీ లింగాపూర్ గ్రామాలలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలనుండి, సాయంత్రం 6 గంటలవరకు విద్యుత్ అంతరాయం ఏర్పడునుందన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

### చిన్నశంకరంపేటలో...

**చిన్నశంకరంపేట, జూన్ 6, ప్రభాతవార్త:** నేడు(శుక్రవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్‌బాబు తెలిపారు. గురువారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ సూరారం, ధర్పల్లి సబ్ స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. సూరారం, దర్పల్లి, భాగీర్తిపల్లి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, రైతులు, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**చిన్నశంకరంపేట, జూన్ 5, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కావేరి పరిశ్రమ మేనేజర్ రంగు పరమేశ్వర్ అన్నారు. బుధవారం నాడు మండల పరిధి ఖాజాపూర్ శివారులో ఉన్న కావేరి ఐరన్ అండ్ స్టీల్ పరిశ్రమలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరిశ్రమలో మొక్కలను నాటారు. అనంతరం సిబ్బందికి పర్యావరణ పరిరక్షణ గురించి తిసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వాతావరణ కాలుష్యం మానవాలికి ప్రమాదంగా పరిణమించిందని, ఇందుకోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలన్నారు. అడవుల పెరుగుదలకు ప్రతి ఒక్కరి కృషి అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ హెచ్‌ఆర్ అశోక్ శర్మ, మేనేజర్లు సతీష్, నవిన్, ఓం ప్రకాష్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## బిడిఎల్ టౌన్‌షిప్‌లో ఉచిత వైద్యశిబిరం

**పటాన్‌చెరు, జూన్ 6, ప్రభాతవార్త:** పటాన్‌చెర మండలం బీడీఎల్ భానూర్ గ్రామ పరిధిలోని బీడీఎల్ టౌన్‌షిప్‌లో గురువారం యశోధ సూపర్ స్పెషాలీటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఫ్రీ కార్డియో చెకప్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీడీఎల్ భానూర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషన్ ముఖ్య అతిథిగా హాజరై మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారుగా 200 మంది మహిళలకు పురుషులకు, బీపీ,షుగర్, ఈసీ,2డిసీఓ టెస్టులు జరిపి వారికి కావలసిన మెడిసిన్స్‌ను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీడీఎల్ బీడీఈఎల్ టీయూసీ- ఐఎన్టీయూసీ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు ఎండి. అహిమదుల్లా కార్యవర్గం, యశోద కార్డియో డాక్టర్స్ బృందం, యశోద మార్కెటింగ్ జీఎం రమేష్ పాల్గొన్నారు. ఐఎన్టీయూసీ యూనియన్ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## 8న ఉచిత ఆయుర్వేద ఔషదం పంపిణీ

**రామచంద్రాపురం, జూన్ 6, ప్రభాతవార్త:** ఈ నెల 8న మృగశిర కార్తిని పురస్కరించుకుని ఉబ్బసం, శ్వాసకోశ సమస్యల పరిష్కారానికి మేడ్చల్ సాయి గీతా ఆశ్రమంలో ఉచిత ఆయుర్వేద ఔషదం పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ సేవకులు శివరాం తెలపారు. 8న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మేడ్చల్ సమీపంలోని కండ్లకోయ గ్రామ దగ్గర సాయిగీతా ఆశ్రమంలో ఔషదం పంపిణి ఉంటుందన్నారు. ఉబ్బసం, శాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివరాం తెలిపారు.

## విద్యార్థుల సంఖ్య పెంచేందుకే బడిబాట

**చిన్నశంకరంపేట, జూన్ 6,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సూరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపధ్యాయుడు శివప్రసాద్ కోరారు. గురువారం నాడు మండల పరిధి సూరారం గ్రామంలో జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ర్యాలి నిర్వహించారు. అనంతరం ప్రధానోపధ్యాయుడు శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని, తల్లితండ్రులను అభ్యర్థించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్య, మౌలిక వసతుల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ స్వయం సహాయ సంఘాలు, సభ్యులు, వివో లీడర్లు విద్యార్థులు పాల్గొన్నారు.


సూరారంలో విద్యార్థులచే ర్యాలి నిర్వహిస్తున్న దృశ్యం